



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23 మార్చి 2025 12 పేజీలు




# బెల్ట్ షాప్ కేరాఫ్ విలేజ్

- గ్రామాల్లో బెల్ట్ షాప్ లు అన్ లిమిటెడ్
- లక్ష రూపాయల మధ్య అమ్మితే 4000 కమిషన్ వైన్స్ యజమానులు
- పల్లెల్లో పదుల సంఖ్యలో బెల్ట్ షాప్ లు, అధిక ధరలతో మద్యం విక్రయాలు..
- దాబాల పేరుతో మద్యం విక్రయాలు, సిట్టింగ్‌లు పెట్టినా పట్టించుకోనీ అధికారులు
- ఒక్కో గ్రామంలో డజన్ మించిపోతున్న బెల్ట్‌షాప్‌లు, యదేచ్ఛగా గుడుంబా విక్రయాలు..

సూర్య కోరుట్ల ప్రతినిధి

పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు అంటారు,కానీ ఆ పల్లెల్లో నిషా నషాణానికి అంటుంది, నిరంతరం నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ మాముళ్ల మత్తుతో పడకేసింది,దీంతో పల్లెలు మద్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారాయి,వాడ వాడలో ఓ బెల్ట్ షాప్ లు,గుడుంబా షాప్ లతో వారి వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలు గా మారింది....2లో



# అకాల వర్షానికి నేలరాలిన పంటలు..

- వందలాది ఎకరాల్లో పంట నష్టం..
- ఆందోళనలో అన్నదాత..
- మరో రెండు రోజులు వర్ష సూచన..





సూర్య పెద్దపల్లి ప్రతినిధి..

అప్పటిదాకా ఎండ దంచి కొట్టి ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వాన, గాలి బీభత్సం అన్నదాతను ఆగమాగం చేసింది. శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రధా నంగా వరి, మొక్కజొన్న, మామిడి తోటలతో పాటు ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. పంట చేతికందే సమ యంలో వడగండ్ల రూపంలో పంటలు దెబ్బ తినడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. యాసంగిలో నీళ్ల లేక ఇతర ప్రతికూల పరిస్థితులలో రైతులు పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అకాల వర్షానికి రైతన్నకు తీరని నష్టం వాటిల్లింది. రైతులకు సకాలంలో పెట్టుబడి సహాయం అందకపోవడంతో అప్పులు తీసుకువచ్చి పంటలు వేస్తే అకాలంగా కురిసిన వడగండ్లు రైతన్నకు కన్నీళ్లు మిగిల్చాయి. (మిగతా 2లో)



# రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవ్

- పభుత్వాలను మార్చే సత్తా రైతులకుంది
- ఓటుబ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకుందాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్




సూర్య జమ్మికుంట

లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేసే రాజకీయ పార్టీలకు పుట్టగతులుండవని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ (మిగతా 2లో)

# పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆది కృషి

- అసెంబ్లీలో మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఆది శ్రీనివాస్



సూర్య వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి పలు అభివృద్ధి సూచనలు తీసుకెళ్లారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని పూర్తిస్థాయిలో బోటింగ్, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన ప్రదేశాల్లో ఒకటైన మిడ్ మానేరు,అనేక మంది పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. (మిగతా 2లో)

## మహనీయుల జయంతి వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో భారత రత్న అవార్డు గ్రహీతలు బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



జయంతి వేడుకలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వేడుకలకు సంపూర్ణ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద అలంకరణ, పూల మాల వేయడం వంటి పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. వేములవాడలో కాంస్య అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం 16 లక్షల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచామని కలెక్టర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల వివరాలతో కూడిన పోస్టర్లు తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా సాధారణ ప్రజల రవాణాకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా రోడ్ బ్లాక్ జరగాలని, ప్రజలకు వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ఇన్చార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్ ఈడిఎస్సీ కార్పొరేషన్ స్వప్న ఏ ఎస్. డబ్ల్యూ ఓ, విజయలక్ష్మి, వివిధ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడితే చర్యలు తప్పవు

### - 50 మందికి జరిమానా, 41 మందికి జైలు శిక్ష - వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, 91మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశ పెట్టగా 50 మంది మందుబాబులకు జరిమాన 41 మందికి జైలు శిక్షలు ఇద్దరికి 07 రోజులు జైలు శిక్ష,07 గురికి మూడు రోజులు జైలు శిక్ష,05 గురికి ఐదు రోజులు జైలు శిక్ష,27 మందికి రెండు రోజుల జైలు శిక్ష మొత్తంగా (1,99,600 రూపాయల) జరిమానా విధిస్తు వేములవాడ జె ఎఫ్ సీ ఏం మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్



వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయిచినటు పేర్కొన్నారు.

**- ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ**

ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కేంద్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసే బాధ్యత బిజెపి నాయకులదే

### - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానానికి కేంద్రంలో చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత బిజెపి నాయకులదేనని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేకే మాట్లాడుతూ రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉందన్నారు. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలంటే కేంద్రం చట్ట సవరణ చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ కుల గనన చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేసిందని మహేందర్



రెడ్డి తెలిపారు. ఇక ఈ బిల్లును ఆమోదింప చేయాల్సింది బిజెపి ప్రభుత్వమేనని ఆయన అన్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని వెల్లడించారు. గత ప్రభుత్వంలా కాకుండా గద్దెనెక్కిన 15 నెలల్లోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని,పోటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో మాటలు కోటలు దాటినా, చేతలు తంగళ్లు దాటలేదని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు మాత్రం అందిన కాడికి దోచుకొని రాష్ట్రంలోని వనరులను కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని యువకుల స్వయం ఉపాధి అవకాశాల కోసం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమాల స్వరూప, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనితతో పాటు కత్తెర దేవదాస్, యెల్లె లక్ష్మీనారాయణ, సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధిహామీ కూలీ మృతి

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలంలోని ఏన్గల్ గ్రామానికి చెందిన పసుల లచ్చయ్య అనే ఉపాధి హామీ కూలీ గుండెపోటుతో శనివారం మృతిచెందాడు. ఉపాధిహామీ కూలీల కథనం ప్రకారం లచ్చయ్య రోజులాగే ఉపాధి పనికి వచ్చాడని పని చేస్తుండగానే అకస్మాత్తుగా కింద పడి అపస్మారక స్థితిలోకి వెళ్లాడని వెంటనే



అంబులెన్స్ ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా లచ్చయ్యను పరిశీలించిన వైద్యులు అప్పటికే లచ్చయ్య గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు తెలిపినట్లు తెలిపారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు, ఉన్నారు. లచ్చయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక పరంగా ఆదుకొనేలా కృషి చేస్తామని ఎంపీడీఓ ప్రదీప్ కుమార్ తెలిపారు.

## వర్షానికి దెబ్బతిన్న పంటల్ని పరిశీలించిన వ్యవసాయ అధికారిణి జయ

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం శాంతినగర్‌లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను శనివారం మండల వ్యవసాయ అధికారిణి జయ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ 35 ఎకరాల్లో



వరిపంట ధాన్యం గింజలు నేల రాలాయన్నారు. ఉన్నతాధికారులకు నివేదిక అందించి ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రైతులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కు అందజేత

**సూర్య గంభీరావుపేట**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించగా శనివారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సమితి భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ



జనరల్ సెక్రెటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బరిగెల కిషన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, పార్టీ ప్రమాద బీమా రూ.2 లక్షల విలువగల చెక్కును కిషన్ భార్య బరిగెల సుమలతకు అందజేశారు. కార్యక్రమంలో గంభీరావుపేట పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, నాయకులు బరిగెల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను శనివారం రోజున రాజన్న సిరిసిల్ల



జిల్లా ఇంచార్జి వ్యవసాయఅధికారి, మండలవ్యవసాయ అధికారి అశ్విని బృందంతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా అకాల వర్షం, వడగల్ల వానతో పంట దెబ్బ తిన్న పంటనష్టం నివేదిక ఆధారంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సంఘ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

**సూర్య, వేములవాడ**

నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శనివారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవరెండ్ ఫాదర్ కరుణాకర్, జిల్లా మహిళా



సాధికారికత కౌన్సిలర్ రోజా, రెవరెండ్ ఫాదర్ అవినాష్, కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ గ్లోరియా, నిర్మల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరసి, వైస్ ప్రిన్సిపాల్ క్యాస్పర్, ప్రైమరీ ఇంచార్జ్ సిస్టర్ తవమని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం శాంతినగర్‌లో శుక్రవారం కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ఆదుకుంటుంది అధైర్య పడొద్దు ఎఎంసీ చైర్మన్ రాములు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నష్ట పరిహారం అందేలా కృషిచేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, డైరెక్టర్ సంతోష్ నాయక్, చంద్రమౌళి, నర్సింగం పాల్గొన్నారు.

# చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్లు చేయండి

**- అధికారులతో ప్రత్యేక సమావేశమైన కలెక్టర్ - కోనేరును పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య మల్యాల**

మల్యాల మండలం కొండగట్టు (ముత్యంపేట) శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కార్యాలయంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. వచ్చేనెల 11 నుంచి 13 వరకు జరగనున్న చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా





మౌలిక వసతులు అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కొండగట్టుగుట్ట పైన దారి వెంట అక్కడక్కడ త్రాగునీటిని ఏర్పాటు చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మాలవిరమణ చేసుకునే స్వాములకు ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేశామని అన్నారు. కోనేరులో మంచినీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచి నింపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎండ వేడిమిని తట్టుకునేందుకు చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ లేకుండా ఎప్పటికప్పుడు పోలీసులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు గుట్టపైన ఆలయ ప్రాంగణంలో చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బంది ఎవరు కూడా భక్తుల వద్ద నుండి డబ్బులు వసూలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.. అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఎస్పీ అశోక్‌లను ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఆర్డీవో మదన్ మోహన్, తాహసిల్దార్ మునేందర్, ఎంపీడీవో స్వాతి, సిఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలి

**- జగిత్యాల జిల్లా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావా వసంత**

**సూర్య సారంగాపూర్**

అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత డిమాండ్ చేశారు. శనివారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో భూక్య గంగాధరనే రైతు మామిడి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు ప్రకృతి కూడా రైతులపై పగబట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం తో ఒకవైపు సాగునీరు లేక ఎండిపోతున్న పంటలు మరోవైపు అకాల వానలతో రైతులు నష్టపోయారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతు



పక్షపాతి పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మోసపూరిత హామీలు అమలయ్యే వరకు రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు. నియోజకవర్గంలో పంట నష్టని అంచనా వేసి వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు రుణమాఫీ కాక రైతుబంధు రాక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెలురాజు, పార్టీ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు కొలుముల రమణ, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాజీ సభ్యులు ఎండబెట్లప్రసాద్, సాంబారి గంగాధర్, మ్యకల జలంధర్, ఒడ్నాల జగన్, ఆనంతుల గంగారెడ్డి, రమేష్, భీమా నర్సయ్య, పసుల రాజ్ కుమార్, నరేష్, యేలేటి రవి, దావనపెల్లిమహేశ్, భీమలింగు, రమేష్ గంగపోశం సాంబారి మల్లేష్, లక్ష్మణ్, దుబ్బయ్య, ఇందయ్య, రాజశేఖర్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడితేనే భవిష్యత్తు

**సూర్య పెగడపల్లి**




నీటిని పొదుపుగా వాడితేనే భవిష్యత్తు ఉంటుందని నంచర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి సుబ్బారావు అన్నారు. వరల్డ్ వాటర్ డే సందర్భంగా శనివారం పాఠశాల విద్యార్థుల చేత నీరు ఆవశ్యకతకు సంబంధించిన మోడల్స్ ప్రాజెక్ట్ వర్క్ ప్రిపరేషన్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ఉన్న 97% ఉప్పునీరుగా రెండు శాతం మంచు గడ్డ రూపంలో ఉందని, మనం వాడుతున్ననీరు ఒక శాతం మాత్రమేనని దీన్ని పొదుపుగా వాడుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. మన అవసరాలకు వాడుకునే నీటి వనరులే కానీ, వృధా చేసే నీటి వనరులు మన దగ్గర లేవని, అందుకోసమే నీటిని అవసరాలకు వినియోగించుకొని నీటి వనరులు కాపాడుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు వాటర్ సైకిల్, సోర్స్ నిత్యజీవితంలో నీటి ప్రాధాన్యత అనే అంశాల పైన విద్యార్థులు వివరించారు. ఉపాధ్యాయులు ఎం రాజు, బి స్వప్న ,బి.సబిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన గోనే శంకర్ ఇల్లు గత కొన్ని రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురై దగ్ధం కాగా మెట్పల్లి పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి ఆరుగురికి రెండు జతల బట్టలు, రైస్ బ్యాంక్ మరియు నిత్యవసరాలు, స్టీల్ వంట సామాగ్రి, దుప్పట్లు తదితర వస్తువులను బాధిత కుటుంబానికి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సురిగి శ్రీనివాస్, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, సీనియర్ రిపోర్టర్ నేరేళ్ల సుభాష్ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టి జీవన్, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, బిజెపి నాయకులు గంగుల మనోజ్, షాప్ల గణేష్, మనోజ్ అమ్ములు రాహుల్, అక్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై నరేష్

**సూర్య మల్యాల**




మల్యాల ఎక్స్ రోడ్ వద్ద శనివారం ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎస్సై నరేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జలంధర్, తుంగపల్లి లక్ష్మణ్, ఎనుగందుల సుధాకర్, ఇందూరి విలాస్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కమీషనర్‌గా స్పందన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా స్పందన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇంచార్జి కమీషనర్‌గా రాయికల్ ఎంపిడివో చిరంజీవి పని చేశారు. నూతన మున్సిపల్ కమిషనర్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## ఈదురు గాలుల వర్షం రైతుల పాలిట శాపం

**- అకాల వర్షం, అపార నష్టం**

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రైతులు కష్టపడి పండించిన పంటలు, పొట్టకు వచ్చిన సమయంలో ప్రకృతి కారణంగా. ఈ సంవత్సరం కూడా రైతుల కంట కన్నీరే మిగిలిస్తుంది. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతన్న కంట నీరు పెడుతున్నారు. ఇప్పటికే చీడ పురుగులు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉరుములు,మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. శుక్రవారం సాయంత్రం భారీ వేగంతో ఈదురుగాలులు వచ్చాయి. దీంతో మండల వ్యాప్తంగా వరి,మొక్క జొన్న నేలకు ఒరిగింది. అనుకోకుండా వచ్చిన ఈదురు గాలుల కారణంగా రైతులు నష్టపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఎల్ ఆర్ ఎస్ రాయితీ సద్వినియోగం చేసుకోండి

**- అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య-కథలాపూర్**



ప్రభుత్వం కల్పించిన ఎల్ ఆర్ ఎస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోని ఇరవై ఐదు శాతం రాయితీ పొందాలని అదనపు కలెక్టర్ బి ఎస్ లత పేర్కొన్నారు. శనివారం మండలంలోని సిరికొండ గ్రామంలోని రైస్ మిల్లులను సందర్శించి సకాలంలో బియ్యం ను ప్రభుత్వానికి మిల్లింగ్ చేసి అందించాలని అన్నారు. ఇంటి పన్ను ను వంద శాతం వసూలు చేయాలని, ప్రజలకు నీటి సమస్య రాకుండా, గ్రామంలో ఎప్పటికపుడు శానిటేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి కి సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దారు వినోద్ కుమార్, ఎంపిడిఓ శంకర్, ఆర్ ఐ నాగేష్, ఎంపీఓ రాజశేఖర్ ఉన్నారు.

## లడ్డు ప్రసాదం సేవలో శ్రీ రామ సేవా సమితి సభ్యులు

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతి పూర్ గ్రామానికి చెందిన శ్రీరామ సేవా సమితి 12 మంది సభ్యులు గోనె రాములు ఆధ్వర్యంలో శనివారం రాజన్న సిరిసిల్లలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో లడ్డు ప్రసాదం సేవకు తరలి వెళ్లారు. సేవ సమితి సభ్యులు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేయడం అభినందనీయం అని పలువురు అభినందించారు. ఈ సేవ కార్యక్రమంలో ఆర్.రమేష్, మాస పాట రాజేందర్, ప్రవీణ్, లక్ష్మి రాజం పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**సూర్య గొల్లపల్లి**



అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం అని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అవారి చందు అన్నారు. శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలో హైదరబాద్‌లో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మండల అధ్యక్షుడు అవారి చందునీ ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవారి చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీస్‌లను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డి రాచరిక పాలన సాగిస్తున్నారు అన్నారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడితే ముందస్తు అరెస్టులు అని నిర్భందించడం అప్రజాస్వామికం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడ్ల గంగాధర్, చింతకుంట శ్రీనివాస్, ఆవుల సాయి, దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 23 మార్చి 2025



# బి ఆర్ ఎస్ వీ నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య ధర్మారం**

చేలో అసెంబ్లీ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ ఎస్ వీ నేతల అరెస్టులు కొనసాగుతున్నాయి బి ఆర్ ఎస్ విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉంటుందనే సమాచారం నేపథ్యంలో శనివారం నాడు ధర్మారం మండల విద్యార్థి విభాగం నాయకులు దేవి వంశీ సోషల్ మీడియా వారియర్ నళినికాంత్ చీదుగు సంపత్ లను ధర్మారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు

విద్యార్థి సమస్యల పై ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు దేవి వంశీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ప్రజా ఉద్యమాలకు వేదిక అయిన ఓయూలో విద్యార్థుల నిరసన కార్యక్రమాలు రద్దు చేయడం అన్యాయం అని అన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి దొడ్డి దారిన రావచ్చు కానీ ఓయూ విద్యార్థులు విద్య, నిరుద్యోగ సమస్యల మీద ప్రశ్నిస్తే తప్పా? అని ప్రశ్నించారు.విద్యా శాఖను తనదగ్గర పెట్టుకొని యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి ని రద్దు చేయాలనే కుట్రలు మానాలని డిమాండ్ చేశారు.100 సంవత్సరాల యూనివర్సిటీ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి



నిర్బంధాలను కొనసాగించలేదు. సమైక్య రాష్ట్రము లో కూడా రేవంత్ రెడ్డిల ఎవరు నిర్బంధాలను విధించలేదని అన్నారు. ముల్కి ఉద్యమాలు ,తెలంగాణ ఉద్యమాలు ,సామాజిక ఉద్యమాలకు వేదికై ప్రజల తరుపున మాట్లాడే గొంతుకలు ఓయూ విద్యార్థులని అలంటి విద్యార్థుల స్వేచ్చను హరించే సర్క్యూలర్ను రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ కార్యకర్తల కార్యక్రమాలకు అనుమతులు అవసరం లేదు కానీ సమస్యలమీద మాట్లాడితే కేసులు పెడుతారా ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.5% నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గు చేటని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పదిహేను నెలల కాలం గడుస్తున్న హామీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో ప్రశ్నించే గొంతులను అణచివేసే పనిలో పడిందని విమర్శించారు.ప్రజా పరిపాలన మరిచి అణచివేసే పనిలో సర్కార్ ఉందని ఎద్దేవా చేసారు.పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని పౌరుల నైతిక హక్కులకు భంగం కలిగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టులు చేయడం విశ్వవిద్యాలయల్లో నిర్బంధాలు విధించడం అప్రజాస్వామికం అని అన్నారు. అధికారం కోసం ఎన్నికల్లో ఇచ్చిన డిక్లరేషన్లు కాగితాలకే పరిమితమయ్యాయని ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టి మాపై ఉక్కుపాదం మోపిన విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై బి ఆర్ ఎస్ వీ అలుపెరుగని పోరాటం చేస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ముచ్చట అటకెక్కిందని స్కాలర్షిప్,ఫీజు రియంబెర్స్మెంట్ అమలు చేయలేక విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్నారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా కన్వీనర్ దేవి నళినికాంత్ బిఆర్ ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు చీదుగు సంపత్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో ట్రాలీ బోల్తా

**- పలువురికి గాయాలు,ముగ్గురి పరిస్థితి విషమం**

**- ప్రమాద సమాచారం తెలుసుకుని వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**

మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.శనివారం ఉదయంవ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో 16 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. మంథని మండలంలోని





బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ



కూలీలు మల్హర్ మండలం మల్లారం గ్రామానికి మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఊడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు తరలించారు. మిగిలినవారిని పెద్దపల్లి, గోదావరి ఖని ప్రభుత్వ హాస్పిటల్లకు తరలించారు. ప్రమాద సంఘటన సమాచారం తెలుసు కున్న మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి గోదావరిఖని ఏసిపి రమేష్, మంథని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సూపరింటెండెంట్ రాజశేఖర్, డాక్టర్ రామ కృష్ణ, గోదావరిఖని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. హిమబిందు తో మాట్లాడి క్షతగాత్రులను అవసరమైతే వరంగల్ ఎంజీఎం, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## వంద శాతం పన్నులు వసూలు చేయాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలో అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో కలసి 100 శాతం ఇంటి పన్ను వసూల్ చేయాలని జిల్లా పంచాయతీ వీర బుచ్చయ్య అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని రాఘవపూర్, అప్పన్నపేట , పెద్దకల్వల గ్రామాల్లో డిపివో పర్యటించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలలో పారిశుధ్య పనులతో పాటు చెత్త సేకరణ ఇంటి పన్ను వసూలు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గడువులోగా ఎల్ ఆర్ ఎస్ కట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డి ఎల్ పి ఓ వేణుగోపాల్, ఎంపీఓ ఫయాజ్ అలీ,ఆయా గ్రామాల కార్యదర్శులు నిశాంత్ రావు , రవీందర్, శ్రీలత సిబ్బంది ఉన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలంలోని చీకురాయి గ్రామంలో అకాల వర్షానికి నష్టపోయిన వరి, మొక్క జొన్న పంటలను బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం కారణంగా మొక్క జొన్న వరి పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని, ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాలలో పర్యటించి నష్టం జరిగిన రైతులకు న్యాయం చేయాలని అన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మోసం చేసినట్టుగా రైతులను ఈ ప్రభుత్వం కూడా పరిహారం ఇవ్వకుండా మోసం చేసినట్లు యితే రైతుల పక్షాన బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మాజీ మండలాధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ రాజమహంత కృష్ణ, ఓల్లే తిరుపతి, ముంజ రాజేంద్ర ప్రసాద్, సతీష్ , ఉమేష్, గాండ్ల రాజేష్ పలువురు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన సదస్సు

**- ఎస్సై రమేష్**

**సూర్య ఓదెల**

పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామంలో ఆటో డ్రైవర్లకు వాహనదారులకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ ,ఇన్సూరెన్స్, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారంలేని వాహనాలపై కేసులు నమోద చేస్తామని, రోడ్డు భద్రతా నియమాలు అందరు పాటించాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామన్నారు. వాహన దారులు తప్పనిసరిగా తమ వెంట వాహన ధ్రువీకరణ పత్రాలు లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. రాష్ డ్రైవింగ్, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా, మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వాహనదారులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వైద్య ఫౌండేషన్ - పటేల్ ఐ కేర్ నిర్వహణలో ఉచిత వైద్య పరీక్షలు

**సూర్య మంథని**



శ్రీ వైద్య ఫౌండేషన్ – పటేల్ ఐ కేర్ వారి నిర్వహణలో మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. శ్రీ వైద్య ఫౌండేషన్ మరియు పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు చైర్మన్ బుద్ధార్థి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో గుండె నిర్ధారణ పరీక్షలు, రక్త పరీక్షలు మరియు కంటి శుక్లాలు, టెరిజం గ్లోకోమా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శిబిరంలో పరీక్ష చేయించుకున్నారు. వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుంది అని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బందేల లక్ష్మణ్, మేకల మధు,కండెల సమ్మయ్య, మేకల లచ్చయ్య, కారోబార్ అప్పల మల్లేష్,సతీష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- ఎంపిడివో శైలజ రాణి**

**సూర్య సెంటినరీ కాలనీ**





విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజ రాణి అన్నారు. వెంకట్రావు పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు సమావేశానికి ఎంపిడివో బద్రి శైలజ రాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత వారం రోజులుగా గ్రామంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం, కిచెన్ గార్డెన్, తడి చెత్త మరియు పొడి చెత్తపై ఇంటింటికీ అవగాహన, ప్లాస్టిక్ నిషేధం,మెడికల్ క్యాంపు వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లుగా తెలిపారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సమావేశ ములో కళాశాల ప్రిన్సిపాల్ నేరేళ్ళ నరేష్, ఎంపీవో దేవరకొండ ఉమేష్, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. నవీన్ కుమార్, ఇంచార్జి ఎంఈఓ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇంటింటా ప్లాస్టిక్ సేకరణతో ఆదాయం

**సూర్య సెంటినరీ కాలనీ**



చెత్త నుంచి సంపదను సృష్టించాలనే ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని పన్నూరు గ్రామ పంచాయతీలో ఇంటింటా మరియు రోడ్లపై నుంచి పారిశుధ్య కార్మికుల ద్వారా చెత్తను సేకరించారు. సేకరించిన ప్లాస్టిక్ బాటిల్స్, గాజు సీసాలు, అట్ట ముక్కలు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను అమ్మివేసి రూ.2260.00లను ఇంటింటా ప్లాస్టిక్ సేకరణ ద్వారా ఆదాయం సమకూర్చుకోవడం జరిగింది.

# పోరాటాలతో రైతు సమస్యలను తీర్చుకుందాం

## - రైతులకు ఇచ్చిన హామీలు పరిష్కరించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**సూర్య చిగురు మామిడి**




మండల కేంద్రంలోని అమరజీవి కామ్రేడ్ ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం చిగురుమామిడి మండల మహాసభ సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలి బాపిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సి.పి..ఐ జిల్లా మాజీ కార్యదర్శి, అలాగే జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు పొనగంటి కేదార్ మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతుకు అష్ట కష్టాలు ఎదురవుతున్నాయని, ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతుల సమస్యలు పరిష్కరింపబడతలేవని పొన్నగంటి కేదార్ అన్నారు. కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలు తడిసి మోపిడైన పరిష్కరింప బడలేదని విమర్శించారు. రైతు సంఘాలు బలోపేతం చేసి రైతు సమస్యలపై, ప్రభుత్వాల పైన పోరాటం చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు, రైతు బంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ, పూర్తిస్థాయిలో అమలు చేయాలని చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ నిరంతరం అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని అమలుపరచలేదని పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుంటే భారీ ఎత్తున రైతు సంఘాల ద్వారా ఆందోళన, నిర్వహిస్తామని హెచ్చరించారు. నూతనంగాఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు అలాగే నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ రైతు సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సిపిఐ భవనంలో రైతు సంఘం జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, బండ రాజిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య, ఎలగందుల రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకులు ఆవునూరి రమేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి, సిపిఐ నాయకులు అందే తిరుపతి,విలాసాగరం అంజయ్య, బసంత్, కయ్యం వీరన్న,తిరుపతి,అనుమోజు జనార్దన్, ఖాతా మల్లయ్య, వివిధ గ్రామాల సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి,రైతు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిల్ల నర్సవ్వ, జగిత్యాల పట్టణానికి చెందిన కొప్పు భారతి, ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన దుర్గం బాలమ్మ,సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన సిరికొండ బుచ్చవ్వ, మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన కస్తూరి రాజం, తదితర,వివిధ గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను,కూతుర్లను,కోడళ్లను,అల్లుళ్ళను, మనుమలను,మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011, సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని, తండ్రి బాలమల్లును పోషించకుండా కొడుతూ, చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్. నెంబర్.340/2024 తేదీ.29-7-2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే కోరుట్ల డివిజన్లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన అక్కడి ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. ఈ విచారణలో సీనియర్ సిటిజెన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య,వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ, తదితరులున్నారు.

# ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలి

## - నీటి వృథాను అరికట్టాలి - ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం "ప్రపంచ నీటి దినోత్సవం" నిర్వహించారు.మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.


### నేడు జరిగే కేటీఆర్ సభకు హాజరు కావాలి

**సూర్య, వీణవంక**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్చే కరీంనగర్ లోని 'వి' కన్వెన్షన్ హాల్ లో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని వీణవంక మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి తెలిపారు. కావున ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచన మేరకు ప్రతి గ్రామం నుండి మండల టిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన తిమ్మాపూర్ జేఏసి సభ్యులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహల ముసుగులను తొలగించి, ఆవిష్కరణ చేయించేలా సహకరించాలని కోరుతూ తిమ్మాపూర్ మండల జేఏసి సభ్యులు శనివారం రాత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని జేఏసీ సభ్యులు తెలిపారు. రెండేళ్ల నుండి ప్రతీ రోజు ఆర్ టి సి అధికారులు బందోబస్తు పేరిట లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని సంజయ్ కి తెలిపారు. వెంటనే విగ్రహల ముసుగులు తొలగించి, ఆవిష్కరణ చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సభ్యులు సుగుర్తి జగదీశ్వరాచారి, మాతంగి శంకర్, దుంద్ర రాజయ్యలు కోరారు.మాజీ మేయర్ వై.సునీల్ రావ్, పార్టీ నాయకులు సొల్లు అజయ్, బత్తుల లక్ష్మీనారాయణ జే ఏ సి సభ్యుల వెంట ఉన్నారు.

### కరీంనగర్ లో కేటీఆర్ సమావేశం విజయవంతం చేయాలి

**సూర్య మల్యాల**



నేడు బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కరీంనగర్‌లో వి కన్వెన్షన్‌లో నిర్వహించే సమావేశం విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కోరారు. శనివారం బి ఆర్ ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్యాల మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి రామ్మోహన్ రావు, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్‌లు మధుసూదన్ రావు, సాగర్ రావు, మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, గొడుగు కుమారస్వామి, బి ఆర్ఎస్ నాయకులు ఏడిపల్లి అశోక్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, మిట్టపల్లి దశరథం, శ్రీనివాస్, కొంక నర్సయ్య పాల్గొన్నారు.

### రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన

**సూర్య మల్యాల**



రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడానికి దరఖాస్తులు చేసుకోవాలని మల్యాల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ అన్నారు. శనివారం మండలంలోని మద్దుట్ల గ్రామంలో రైతులకు ఆయిల్ ఫాం పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారి మాట్లాడుతూ జిల్లాకి లోహియా edible ఆయిల్స్ కంపెనీ కేటాయించడం జరిగింది. ఎకరానికి 57 మొక్కలు 90శాతం రాయితీతో ఒక మొక్కకి 20/- చొప్పున ఎకరానికి 1140/- డీడీ DHSO, జగిత్యాల పేరున కట్టాలని అన్నారు. డ్రిప్ పరికరాలు సన్నకారు,చిన్న రైతులకు 90 శాతం రాయితీ, ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీతో GST మాత్రమే కట్టవలసి ఉందన్నారు. మొదటి నాలుగు సంవత్సరములు 4200/- చొప్పున రైతులకు ప్రోత్సాహకం వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. నాలుగో సంవత్సరం నుండి ముప్పై ఏండ్ల వరకు పంట చేతికి రావడం జరుగుతుంది. పంట దిగుబడి సరాసరి 10-12 టన్నులు ఖాయాడం జరుగుతుంది. పండించిన గెలలను మండలానికి కేటాయించిన కలెక్షన్ సెంటర్ నందు రైతు విక్రయించాల్సి ఉంటుంది. గేలలను విక్రయించిన 3-5 రోజులలో రైతు బ్యాంక్ ఖాతాలలో డబ్బులు కంపెనీ జమ చేయడం జరుగుతుంది. ప్రస్తుతం టన్ను ధర మార్కెట్ నందు 20 వేల వరకు అవసరం ఉన్న రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో శనివారం బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాలవికాస సంస్థ, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. నీటిని వృధా చేయరాదని తెలిపారు.

# రక్తదానం మహోన్నత కార్యం...

## - రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్, రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ను శనివారం రోజున కరీంనగర్లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువతను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశ భక్తి,ప్రజల పట్ల గౌరవం,పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు. కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను



పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో, ఆలోచనలతో ముందు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తలసేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే రక్తదానంతో వారికి ప్రాణ భిక్షపెట్టండన్నారు. దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెళ్లి, మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని, ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, ఎన్పైపి రాష్ట్ర అధ్యక్షులు కె యాదవరాజు, మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ అదృష్టంగా భావించాలి

## - అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ప్రజలకు సేవలందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ శిక్షణ ఇక్కడ పూర్తి చేసుకొని హైదరాబాద్ వెళ్తున్నందున జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో ర్యాంకు సాధించిన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు కలిగిన జిల్లాకు రావడం, ఇక్కడ శిక్షణ పొందడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఎక్కడ, ఏ స్థాయిలో ఉన్నా కరీంనగర్ జిల్లాను మరవద్దని కలెక్టర్ కోరారు. దిశ కార్య



క్రమం విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఎంచుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసేదాకా వదలని అధికారిగా అజయ్ యాదవ్ నిలుస్తారని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ విధి నిర్వహణలో భాగంగా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించారని అన్నారు.సాఫ్ట్ స్కిల్స్, టెక్నాలజీపై అపారమైన అనుభవం ఉందని తెలిపారు. జిల్లా అధికారులతో మమేకమై క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఒక సీనియర్ కలెక్టర్ నేతృత్వంలో పని చేయడం వల్ల పరిపాలనాపరమైన అనేక విషయాల పట్ల అవగాహన వచ్చిందని తెలిపారు. శిక్షణ కాలంలో కలెక్టర్ తనకు ఎన్నో విషయాల్లో సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించారని అన్నారు. విలువైన సమాచారం, అవగాహన కల్పించిన జిల్లా అధికారుల సహకారం ఎప్పటికీ మరువలేనని తెలిపారు.ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సహా పలువురు అధికారులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్,మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పెయి, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమస్త జీవకోటికి నీరు ప్రాణదారం...

## - డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్.-నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ

**సూర్య సైదాపూర్**

సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్.-నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ.ఈ రోజు సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్.-నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బి.సి.ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. సమస్త జీవకోటికి నీరు ప్రాణాధారం. ఈ నీటిని మానవులు పొదుపుగా వాడుకోవాలని, అవసరమైన మేరకే నీటిని వాడాలని, నీటి కాలుష్యం కాకుండా చూడాలని, నీటి ఉత్పాదకతను పెంచడానికి అనుకూలమైన నీటిపారుదల పద్ధతులను పాటించాలని, నేలలో తేమను పెంచడానికి పశువుల పెంటలు, గొర్రెల మందలు, పచ్చి రొట్ట ఎరువులు,అంతర పంటలు, వేసుకోవాలని తెలపడం జరిగింది. అలాగే నేలను దుక్కి చేయడం తగ్గించాలని, రైతులందరూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, వాడిన ఖాళీపురుగు మందు డబ్బా లను



జాగ్రత్తగా నాశనం చేయాలని, రైతులందరూ భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు,ఫామ్ పాండ్స్, కందకాలు తవ్వుకోవాలని తెలపడం జరిగింది. పై విషయాలు అన్ని పాటిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రమేష్, సాయికిరణ్, సోనీ, మమత మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. సి.ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. సమస్త జీవకోటికి నీరు ప్రాణాధారం. ఈ నీటిని మానవులు పొదుపుగా వాడుకోవాలని,అవసరమైన మేరకే నీటిని వాడాలని, నీటి కాలుష్యం కాకుండా చూడాలని, నీటి ఉత్పాదకతను పెంచడానికి అనుకూలమైన నీటిపారుదల పద్ధతులను పాటించాలని, నేలలో తేమను పెంచడానికి పశువుల పెంటలు, గొర్రెల మందలు, పచ్చి రొట్ట ఎరువులు,అంతర పంటలు, వేసుకోవాలని తెలపడం జరిగింది. అలాగే నేలను దుక్కి చేయడం తగ్గించాలని, రైతులందరూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, వాడిన ఖాళీపురుగు మందు డబ్బాలను జాగ్రత్తగా నాశనం చేయాలని, రైతులందరూ భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, కందకాలు తవ్వుకోవాలని తెలపడం జరిగింది. పై విషయాలు అన్ని పాటిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రమేష్, సాయికిరణ్, సోనీ, మమత, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## "చెత్త" వేస్తే...చెప్పు "దెబ్బ"....



పట్టణంలో పారిశుద్యాన్ని మెరుగు పరిచేందుకు, ప్రజల్లో పరిశుభ్రతపై బాధ్యతలు పెంచేందుకు అధికారులు అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతుంది. రోడ్లపై చెత్త వేసేవారికి జరిమానాలు విధించిన కూడా తీరు మార్చుకోవడం లేదు. ప్రజలు చెత్త బయట వేయకుండా స్వచ్ఛ ఆటో ద్వారా ఇంటి నుండి చెత్త సేకరిస్తున్నారు పారిశుద్ధ్య కార్మికులు. కానీ కొంతమంది వీధుల్లో రోడ్లపై చెత్త వేస్తున్నారు. పెద్దపల్లి పట్టణంలోని లక్ష్మీ నగర్లో డి 83 లింకు కెనాల్ కట్టపై చెత్త వేస్తుండడంతో కెనాల్కు ఆనుకొని ఉన్న ఇంటి యజమాని చెత్త వేసే వారి నీ వినూత్న రీతిలో హెచ్చరిస్తున్నాడు.కట్టెకు చెప్పులు,చీపురు కట్టి "చెత్త వేస్తే..చెప్పు దెబ్బ" అని తెలియజేశాడు. ఇది చూసిన చెత్త వేయడం ఆపుతారో చూడాలి.

**- సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## వృద్దురాలి అదృశ్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ఎనగందుల సరోజన(65) అనే వృద్దురాలు ఈ నెల 21 నుండి కనిపించడం లేదని వృద్దురాలి కుమారుడు శ్రీకాంత్ శనివారం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు సిఐ వేణుగోపాల్ తెలిపారు.ఉదయం 9 సమయంలో జగిత్యాల పట్టణంలో గల కొత్త బస్టాండ్ ఏరియాలో తప్పి పోయినది, ఎక్కడ వెతికిన కనిపించుటలేదు అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. వృద్దురాలు ఎవరికైనా కనిపించిన జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించగలరని లేదా 8712656815, 8712573695 సెల్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

## రామగుండంను టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలి

**- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**



పరిశ్రమలకు, ఆధ్యాత్మికతకు పుట్టినిల్లుగా విరాజిల్లుతున్న రామగుండంను టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలని స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ శనివారం అసెంబ్లీలో స్పీకర్ ను కోరారు. తన నియోజక వర్గంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును వద్ద నిరంతరం 5 టీఎంసీల నీరు ఉంటుందని, ఈ ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా రాముని గుండాల గుట్ట, త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది పరీవాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయని, మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7 ఎల్ఈపి బొగ్గు గనిని మైనింగ్ టూరిజంగా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం మూసివేశారని చెప్పారు. ఆ బొగ్గు గనిని యథావిధిగా మైనింగ్ టూరిజంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రామగుండం ప్రాంతంలో పారా గ్లైడింగ్, హట్ బెలూన్స్, మైనింగ్ టూరిజం టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నది ప్రాంతంలో బోటింగ్ తదితర అహ్లాదకరమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పీకర్ను కోరారు.

# వ్యవసాయంపై కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 8 శాతమే నిధులు కేటాయించిందని, దీంతో వ్యవసాయం పట్ల కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ శివారులో నిర్మించిన 500 రెండు పడక గదుల ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఎవరికి ఇండ్లను కేటాయించకపోవడం మూలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా తయారయ్యాయన్నారు. 15 రోజుల్లో అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని, లేనియెడల అర్హులైన లబ్ధిదారులతో ఇండ్లను స్వాధీనం చేసుకొని పేదలు నివాసం



ఉంటారని పేర్కొన్నారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. నీటి ఎద్దడి నివారణకు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడికి అక్కడ చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్ మూడు లక్షల 5000 కోట్లు కేటాయించినప్పటికి ప్రాధాన్యత రంగాలను పూర్తిగా విస్మరించారని, విద్యా, వైద్యానికి తగినంత నిధులు కేటాయించలేదని అన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ. 12000, కౌలు రైతులకు రూ. 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కమిటి సభ్యులు కొంకట చంద్రయ్య, నాయకులు చేరాలు, దాట్ల రత్నాకర్, మాట్ల చిరంజీవి, మోరే మహేష్, కొడిమ్యాల వెంకటేష్, పోడిశెట్టి ప్రభు, శంకర్, అన్నపు రమేష్, గోనే ప్రశాంత్, మద్ద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం...రైతులకు అపార నష్టం

## - నేలవాలిన మొక్కజొన్న, వరి పంట - నేలరాలిన మామిడి కాయ

## - వర్షానికి భారీగా దెబ్బతిన్న పంటలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో అకాల వర్షం రైతులను నిండా ముంచింది. శుక్రవారం రాత్రి కురిసిన ఈదురు గాలులు, వడగళ్లతో భారీ వర్షం కురిసింది. చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలవాలగా, మామిడి కాయలు రాలిపోయాయి. నువ్వు పంట పోయింది. వరి పంట అక్కడికక్కడే పడిపోంయంది. ఉడకబెట్టిన పసుపు నానిపోయి నష్టం వాటిల్లింది. జగిత్యాల గ్రామీణ మండలంలోని చల్‌గల్, లక్ష్మీపూర్, హైదరపల్లి, నర్సింగాపూర్, వెల్దుర్తి తదితర గ్రామాల్లో పంట నష్టం వాటిల్లింది. ప్రభుత్వం పంట నష్టం అంచన వేసి తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం వేస్తున్నారు. ప్రాథమిక అంచన ప్రకారం రెండు



వేల ఎకరాల మామిడి రాలిపోగా, 15 వందల ఎకరాల మొక్కజొన్న పంట నేలవాలినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. దెబ్బ తిన్న పంటలను మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత పరిశీలించి రైతులను ఓదార్చారు. ప్రభుత్వం వెంటనే రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**- పిడుగుపాటుకు గేదె మృతి**





జగిత్యాల రూరల్ మండలంలోని హైదర్ పల్లి గ్రామంలో పడస వెంకటి అనే రైతుకు చెందిన సుమారు ఒక లక్ష రూపాయల విలువగల గేదె శుక్రవారం రాత్రి పిడుగు పాటుకు మృతి చెందింది. పశువుల పాకలో ఉన్న గేదె పై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందగా బాధిత రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

**- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో అకాల వర్షం వల్ల నష్టపోయిన మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్ రైతులతో కలిసి పరిశీలించారు. పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని వారు తెలిపారు. రైతులు పన్నాల తిరుపతి రెడ్డి, రాజీ రెడ్డి,చెరుకు జాన్, సత్తి రెడ్డి పాల్గొన్నారు.



# వడగండ్ల వాన...రైతులకు కడకండ్లు..

## - 1600 ఎకరాలలో పంట నష్టం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

వేసవి రాకముందే ఎండ తీవ్రత పెరిగి వేడికి ప్రజలు సతమతమవుతున్న వేళ శుక్రవారం ఒక్కసారిగా అకాల వర్షాలు కురిశాయి. ఎండి పోతున్న పంటలను రాత్రింబవాళ్లు అష్టకష్టాలు పడి కాపాడుకున్న రైతన్నలకు మాత్రం వడగళ్ల వాన కడగండ్లను మిగిల్చాయి. జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాళ్లతో కూడిన వడగళ్ల వాన కురవడంతో పంట నేలకు రాలింది. పొట్ట దశకు వచ్చిన వరి పంటకు నష్టం వాటిల్లింది. అలాగే మొక్క జొన్న పంట నేల వాలింది. ఎన్నో ప్రయత్నాలు చేసి కాపాడుకున్న పంట నష్టపోయామంటూ రైతులు కన్నీరు మున్నీరయ్యారు.



**నేలవాలిన పంటలు...**

**- పరిశీలించిన వ్యవసాయ అధికారులు**

పెద్దపల్లి మండలంలో శుక్రవారం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ముత్తారం, రాంపల్లి, హనుమంతునిపెట్, భోజన్నపేట్, చీకు రాయి, పెద్ద బొంకూర్ గామాలలో కురిసిన వడగళ్ళ వర్షానికి నష్టపోయినటువంటి వరి, మొక్క జొన్న, పెసర నువ్వు,



కూరగాయల పంటలను మండల వ్యవసాయ అధికారి అలివేణి ఆధ్వర్యంలో వ్యవ సాయ విస్తీర్ణాధికారులు పరిశీలించారు. దాదా పుగా 1300 ఎకరాలలో వరి, 291 ఎకరాలలో మొక్కజొన్న పంట కూరగాయ పంటలు మరియు పెసర నువ్వు పంటలు కూడా నష్టపోయినట్టు ఏవో తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ 2020 నందు రెగ్యులరైజేషన్ ఫీజు చెల్లించబడిన వారికి శనివారం మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య లబ్ధిదారులకు మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 31 లోగా రుసుము చెల్లిస్తే 25 శాతం తగ్గింపు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఆన్ లైన్‌లో రుసుము చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తామని తెలిపారు. దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారిణి అశ్విని గాంధీ, టౌన్ ప్లానింగ్ కంప్యూటర్ ఆపరేటర్ ఎం.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..??

## - బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్

**సూర్య, వీణవంక**





ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా అని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. శనివారం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో వారి స్వగృహంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ ను పోలీసులు అక్రమ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగం మొత్తం నిర్వీర్యం అయ్యే పరిస్థితిలో ఉందని, దీనికి నిదర్శనం బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపులు చూస్తే అర్థమవుతుందని, ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకు 15 నెలల కాలంలో నేటి బాలలే రేపటి పౌరులని చెప్పుకునే విద్యావ్యవస్థలో ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎంపి సంజయ్ పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హుజురా బాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో అనారోగ్యంతో మృతి చెందిన జూలపల్లి కమల కుటుంబాన్ని కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ శనివారం సంద ర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కమల కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకుని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, నాయకులు నల్ల సుమన్, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు పర్శారములు ఆధ్వర్యంలో శుక్రవారం శాలివాహన చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...శాలివాహన చక్రవర్తిని కొనియాడుతూ, విక్రమాదిత్యున్ని యుద్ధంలో ఓడించి రాజ్యాన్ని తనవశం చేసుకొని రాజ్యస్థాపన చేసి తనపేరిట శకం నెలకొల్పాడన్నారు. అందుకే నేటికి శాలివాహన శకంగా పిలువబడుతుందన్నారు.ప్రపంచాన్ని ఏలిన యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి కుమ్మర కులస్తుడు కావడం గర్వకారణమన్నారు.శాలివాహన చక్రవర్తి జయంతిని రాజకీయాలకతీతంగా ఘనంగా జరుపుకోని ఐక్యతను చాటటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, శాలివాహన కుమ్మరి సంఘం మండల సంఘ సభ్యులు,వివిధ గ్రామాల కులసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నీటి కష్టాలు

**సూర్య పాలకుర్తి.**

నీటి కోసం ఆ భగీరథుడు అప్పుడు ఎన్నో ప్రయత్నాలు చేశాడని మనం విన్నాం. ఇప్పుడు తాము పండించిన పంటను కాపాడుకునేందుకు కళ్ళముందే ఎండిపోతా ఉంటే తట్టుకోలేక ఆ భగీరథ ప్రయత్నాలు రైతులు కూడా చేయడం గమనార్హం. ఈసాల తక్కల పెళ్ళికి చెందిన భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి తీగల కొమురయ్య తన వంతు ప్రయత్నాన్ని చేపట్టడం శనివారం చోటు చేసుకుంది. ఈసాల తక్కలపల్లి చెరువు కింద సుమారు 300 ఎకరాల వరకు రైతులు సాగు చేస్తుంటారు. ప్రస్తుతం వారబంది కావడంతో సరిపోయినంత నీరు అందుబాటులో లేకపోవడంతో పంటలు



ఎండిపోతున్నాయి ఈ దశలో రైతులు పొలాల వద్ద పడుకుంటూ వంతుల వారీగా నీళ్లను పెట్టుకుంటున్నారు. అయినప్పటికీ మండుతున్న ఎండలవల్ల పొలాలు ఎండిపోతున్నాయి. ఇది గమనించిన రైతు తీగల కొమురయ్య గత వేసవి కాలంలో చెరువు పూడికతీత సందర్భంగా ఏర్పడ గుంతల్లో నీరు నిలిచి ఉండటాన్ని గమనించి తన సొంత ఖర్చులతో ఆ నీటిని చెరువు మధ్యలోకి జెసిబి ద్వారా కాలువ తీసి మళ్లించారు. గతంలో చెరువులో మట్టి తీసినప్పుడు నాలుగైదు గుంతలు పెద్దపెద్దవి ఏర్పడ్డాయని వాటిలో నీరు నిలిచి ఉందని అది ఎండలకు ఆవిరి అయిపోయే అవకాశం ఉండడంతో చెరువుమధ్యలోకి మళ్ళిం చామని దీని ద్వారా చెరువుల నీటిమట్టం పెరిగిం దని ఇది రైతులకు చెరువులో ఉన్న చేపలకు ఊరటని ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు. సాగునీరు అందిస్తామని చెప్పే పాలకుల మాట లకు చేతలకు పొంతన లేకపోవడంతో తాము ఈ చిన్నపాటి భగీరథ ప్రయత్నాన్ని చేపట్టడం జరిగిందని చెప్పుకొచ్చారు.

## సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

### -ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధి ంచిన 15 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శనివారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమం లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత



చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగం లో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల నష్టపరిహారం అందించాలి

### - బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి

**సూర్య జూలపల్లి**



అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని, ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరి హారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నేల వాలిన మొక్కజొన్న పంటలను మండల పార్టీ నాయకులతో కలసి జూలపల్లి మండల కేంద్రంలో, వడుకపూర్ గ్రామాల్లో పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పండించుకున్న రైతుల కష్టాలు దయనీయంగా ఉన్నాయని, నోటికాడ అన్నం నేలపాలయిందనే రైతుల ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, కొప్పుల మహేష్, అమరగాని ప్రదీప్ కుమార్, పెంట లచ్చయ్య,కొమ్మ ఐలయ్య,తీగల అశోక్,దొడ్ల రాజయ్య,పెద్దోళ్ల ఐలయ్య, దాడి రవీందర్, వేల్పుల ఓదెలు, గుమ్మడి శ్రీనివాస్,బొజ్జ సంపత్,మేరుగు కనకయ్య, వేంసాని కొమురయ్య, గడ్డం తిరుపతి రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,మల్లెత్తుల రాజు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల అపార నష్టం

**సూర్య ఎలిగేడు**



శుక్రవారం రోజున కురిసిన అకాల భారీ వర్షాలకు జల్లు పీసు దశలో ఉన్న మొక్కు జొన్న పంటలు ఎలిగేడు మండలం లో నేలకు ఒరగడం వలన మండల రైతుల కు పంట నష్టం జరిగి నట్లు అధికారులు తెలిపారు. మండలం లో దాదాపు 209 ఎకరాల్లో మొక్కజొన్న ప్రాథమికంగా నష్టం జరిగింది ఇందులో ధూళికట్ట, ర్యాకల్ దేవ్ పల్లి గ్రామాల్లో పంట నష్టం ఎక్కువ జరిగి నట్లు వ్యవసాయ దారులు తెలిపారు అధికారులు రైతులకు సంబంధించిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎ. డి. ఏ కాంతారావు, ఏ ఓ ఉమాపతి, ఏ . ఈ. వో లు సురేష్, నరేష్, గణేష్ నష్టాన్ని అంచనా వేయడం జరిగింది.

## పాదయాత్ర ముగింపు సమావేశానికి తరలి వెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు

**సూర్య పాలకుర్తి.**



భారత రాష్ట్ర సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ చేపట్టిన పాదయాత్ర ఎర్రవెల్లికి శనివారం చేరుకుంది. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి పాలకుర్తి మండలం నుండి పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. ఈ నెల 17న కోరుకొండ చందర్ సాగు తాగునీటి విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందులను నిరసిస్తూ గోదావరిఖని నుండి ఎర్రబెల్లి వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ ముగింపు పాదయాత్ర శనివారం జరిగింది ఈ కార్యక్రమానికి నాయకులు వెళ్లారు. ఈసాల తక్కలపెల్లి నుండి గ్రామ శాఖ అధ్యక్షులు బండి శీను ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎర్రవెల్లికి తరలి వెళ్లారు. గ్రామానికి చెందిన కూరగాయల రమేష్ చంద్రన్న వెంట ఈ పాదయాత్రలో మొదటి నుండి పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఇతర గ్రామాల నుండి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు.

## బేగంపేటలో నీటి మోటారును అందజేసిన దాసరి శివ

### -హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మోటారు చెడిపోయి ఊదరి వాడ, హనుమాన్ దేవాలయ సమీపం లోని వాడల్లో నీటి సరఫరా నిలిచిపో యి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వాడ ప్రజలు దాసరి శివ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన దాసరి శివ వాడ ప్రజలకు నూతన మోటారు ని కొనుగోలు చేసి నీటి సరఫరాని పునరుద్ధరించారు.హర్షం వ్యక్తం చేసిన వాడ ప్రజలు ఈ సందర్భంగా దాసరి శివను సన్మానించారు.మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో మోటారును అందజేసినట్లు దాసరి శివ తెలిపారు.

## అకాల వర్షంతో నేలవాలిన మొక్కజొన్న ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల ఆవేదన

**సూర్య జూలపల్లి**



శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షం అన్నదాతను నిండా ముంచే సింది. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నలకు ఊహించిన విధంగా అకాల వర్షంతో కన్నీళ్లు మిగులుస్తున్నాయి. యాసంగి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఉగాది పండుగకు ముందు అన్నదాతలు ఊహించని కష్టాల్లో పడ్డారు.చేతికి రావలసిన మొక్కజొన్న పంట నేలవాలి తీవ్రంగా దెబ్బతినగా,వరి, ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని జూలపల్లి,వడ్కాపూర్, కుమ్మరికుంట, కోనరావుపేట, అబ్బాపూర్ తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి మండల వ్యాప్తంగా మొత్తం 399 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం వాటిల్లిందని నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తామని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.ఆయా గ్రామాల రైతులు, ఏఈఓలు రాకేష్,శ్రీవాణి,కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - బీ జే పీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం, మండలం పరిధిలో ఉన్న ధూళికట్ట గ్రామం లో శనివారం సాయంత్రం వడగ ండ్ల వర్షానికి రైతులకు చెందిన మొక్క జొన్న, వరి పంటలు వర్షం దాటికి దెబ్బతినడం తో బీ జే పీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి రైతులకు చెందిన మొక్క జొన్న, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చెందిన ఒక ఎకరానికి 50,000/- వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వకుంటే రైతుల తో కలిసి బీ జే పీ ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ జే పీ నాయకులు ప్రదీప్ కుమార్, జ్యోతి బసు, రంజిత్ రెడ్డి, మహేష్, అశోక్, శ్రీనివాస్ గౌడ్, ఓదెలు, శ్రీనివాస్ , అశోక్ రావు, సదానందం, మహేష్, రాజిరెడ్డి జిల్లా, మండలాలకు చెందిన బీ జే పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు "కంటి అద్దాల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ 8వ కాలనీ లోని సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -3 నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్రమాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాలల స్వస్థత కార్యక్రమంలో భాగంగా 5 నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కంటి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించారు. అలాగే విద్యార్థులకు దృష్టి లోపం నకు గల కారణాలు, చిన్న వయస్సులో గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు వివరించారు. అలాగే దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి "కంటి అద్దాల పంపిణీ " చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం సాధించాలని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ అన్నారు. 8వ కాలనీ లోని సింగరేణి ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను కొత్తగూడెం నుండి విచ్చేసిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ కలిసి ఆశీర్వదించారు. అలాగే పరీక్ష సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా పాటించవలసిన నియమాలను వివరించి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపారు. అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఆశీస్సులు అందజేశారు.

# కోనరావుపేట లో బిఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య, కోనరావుపేట**

నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడిలో భాగంగా హైదరాబాద్‌కు వెళ్తున్న బీఆర్ఎస్వీ నాయకులు శివతేజ రావు,వేణు లను కోనరావుపేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపడానికి తరలి వెళ్తున్న తమను అరెస్ట్ చేయడం తగదన్నారు. అక్రమ అరెస్టులు



అప్రజాస్వామికమన్నారు. ఇలా అరెస్టు చేయడమేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు.అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటి లో ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయకూడదని వైస్ ఛాన్సలర్ జారి చేసిన సర్క్యులర్ భావప్రకటన స్వేచ్ఛను హరిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పోతిరెడ్డిపల్లిలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నీటి ఆవశ్యకతపై బాల వికాస సంస్థ మేనేజర్ పబ్బు సులోచన మహిళలు, విద్యార్థులకు అవగాహన



కల్పించారు. అనంతరం విద్యార్థులు, మహిళలు నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సులోచన, ప్రధానోపాధ్యాయురాలు సునీత, కో ఆర్డినేటర్ సుమలత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు

**సూర్య, పెగడపల్లి**



మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో నష్టపోయిన పంటలను శనివారం అధికారులు పరిశీలించారు. గ్రామాల్లో మామిడి తోటలు, వరి పొలాలు, మొక్కజొన్న పడిపోయి పంట నష్టం వివరాలను అధికారం నమోదు చేసుకున్నారు.పంట నష్టాన్ని పై అధికారులకు తెలియజేసి ప్రభుత్వం ద్వారా రైతులకు సహాయం అందేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి రవీందర్, ఏవో శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీనివాస్, ఏఈఓ సరోజిని, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంకలో శనివారం శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో నాయకులు కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం శాలివాహన చక్రవర్తి జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు. అలాగే కుమ్మరులను ఆదుకునేందుకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం వీణవంక మండల అధ్యక్షుడు ఆవునూరి శ్రీనివాస్, రమేష్, నరేష్, నవీన్, సమ్మయ్య, తిరుపతి, రాజు, శ్రీనివాన్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నాయకుల ధర్నా

**సూర్య, వీణవంక**



అసంఘటిత రంగ, హమాలీ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ అణచివేత దోరణికి నిరసనగా వీణవంకలో శనివారం సిఐటియు నాయకులు ధర్నా చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుత నిరసన తెలిపేందుకు సిద్ధం అవుతుంటే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడం దారుణమని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్, రవీందర్, రమేష్, రాజేందర్, ఓదెలు, రాజేశ్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సన్నాహాక సమావేశానికి హాజరు కావాలి


**సూర్య, వీణవంక**



ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నేడు హుజురాబాద్ పట్టణం సాయిరూప గార్డెన్స్ లో సాయంత్రం 4 గంటలకు సన్నాహక సమావేశం కలదని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్, కూడ చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు హాజరవుతారని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరు కావాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి కేంద్రమంత్రి సంజయ్ పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ఇప్పల పల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి తండ్రి మరణించడంతో శనివారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, ముత్యాల రవీందర్, బొంగని సదానందం, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, గొడుగు వినోద్, గోపి, హరీష్, అజయ్, శివ, తిరుపతి రెడ్డి, సతీష్, మారం తిరుపతి రెడ్డి, దసారపు అశోక్, శ్రీనివాస్, కంకల సంతోష్, దామోదర్, ఉడుత కుమార్, అనిల్, బాబురావు, ప్రశాంత్, ముత్యాల సతీష్, కార్యకర్తలు ఉన్నారు.

## నూతన తహశీల్దార్ ను కలిసిన బిజెపి నాయకులు

**సూర్య,కోనరావుపేట**



కోనరావుపేట మండల నూతన తహశీల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మి బిజెపి జిల్లా నాయకులు గోపాడి సురేందర్ రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గొట్టే రామచంద్రం, వెలిశాల రవీందర్,బొల్లారం తిరుపతి, ఆకుల నాగరాజు,బోయిని నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట మజీద్ కు మైక్ సౌండ్ సిస్టమ్ అందించిన కొత్త జయపాల్ రెడ్డి

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలోని మంగపేట గ్రామ ముస్లింలా మజీద్ కు మైక్ సౌండ్ సిస్టమ్ అందినట్లు మజీద్ కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామ పంచాయితీలోని దాదాపు 150 మంది ముస్లిం సోదరులు కలిసి మజీద్ ను గత 12 సంవత్సరాల క్రితం నిర్మాణం చేశారు. ఆ మజీద్ కు 12 సంవత్సరాలనుండి మైక్ సౌండ్ సిస్టం లేదు. ఇట్టి విషయాన్ని మజీద్ కమిటీ సభ్యులు కొత్త జయపాల్ రెడ్డిని కోరగా దాదాపు 30వేల రూపాయలతో పూర్తి మైక్ సౌండ్ సిస్టంను కొని ఇచిన్నట్లు తెలిపారు. తమ సమస్య గుర్తించి సౌండ్ సిస్టమ్ అందించినందులకు ముస్లిం సోదరులు కృత్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమలో మంగపేట మజీద్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ సయెద్ ఇమామ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ కసీం,సెక్రటరీ సయెద్ హుస్సేన్, వైస్ సెక్రటరీ సయెద్ కరీం,ట్రెజరర్ సయెద్ బడ కరీం,మెంబెర్స్ షేక్ మోహినొద్దీన్, సయెద్ మౌలాన, షేక్ అలీ, షేక్ ఇమామ్,షేక్ హుస్సేన్, షేక్ సలీం, జయపాలన్న మిత్మండలి సభ్యులు పాలోన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రశ్నించే వారిని అణిచి వేయలేరు

**-బిఆరెస్వీ నియోజకవర్గం అధ్యక్షులు ,బంధారపు అజయ్ కుమార్ గౌడ్**

**సూర్య, చొప్పదండి**



అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో బిఆరెస్వీ, బిఆరెస్వి నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి చొప్పదండి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బిఆరెస్వీ నియోజకవర్గం ఇంచార్జి బంధారపు అజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఇలాంటి అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప వేరే ఏమీ లేదు అన్నారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని అడుగుతే అక్రమ అరెస్టుల అని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.అజయ్ కుమార్ గౌడ్ తో పాటు చొప్పదండి మండల యువజన విభాగం అధ్యక్షుడు మారం యువరాజ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భక్తి విజయ్, మండల ప్రధాన కార్యదర్శి జనప శేఖర్,విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు సిరవేణి శ్రీకాంత్, విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్,మండల్ జనరల్ సెక్రెటరీ దాసరి అనిల్, మోదుంపల్లి రాజేందర్, పోరండ్ల నితీష్, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత మరిచిన తాజా, మాజీ ఎంఎల్‌ఏ లు కవ్వంపల్లి, రసమయి

**-బిజెపి మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి**

**సూర్య, గన్నేరువరం**



మానకొండూర్ నియోజకవర్గంలో ముఖ్యంగా గన్నేరువరం, బెజ్జంకి మండలాలలో గత 4,5 రోజులుగా జరుగుతున్న సంఘటనలు దురదుష్టకరం, ఒకరేమో తాజా ఎంఎల్ఏ, ఒకరేమో మాజీ ఎంఎల్ఏ, కానీ ఇద్దరూ కూడ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కాకుండ ఒకరినొకరు పరస్పర నిందారోపణలు చేసుకుంటూ హంగు ఆర్భాటలతో అక్కరకు రాని నిరసనలు, బలప్రదర్శనలు చేసుకుంటూ ప్రజలు వాళ్ళకిచ్చిన బాధ్యత మరచి ప్రవర్తించటం సిగ్గు చేటు, ఇకనైనా సమస్యల నుండి ప్రజల దృష్టి మరల్చడంలో పెట్టే శ్రద్ధ, సమస్యల పరిష్కారం మీద పెట్టి గన్నేరువరం నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ ను డిమాండ్ చేస్తున్నాం, మీ ఆరు గ్యారంటీ లకు ఎలాగు మీ ముఖ్య మంత్రి నిల్లోదిలేసినాడు, కనీసం మంజూరు అయిన పనులు అయిన పూర్తి చేయండి లేనిచో అప్పుడు బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన బీజేపి పార్టీ, ఇప్పుడు కూడ సమస్యల పట్ల ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ నాయకులని గ్రామాల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు – ప్రభుత్వం అండగా ఉంటుంది

## - అకాల వర్షాలకుపంట నష్టపోయిన రైతులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని.. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు..కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని



కొన్నిచోట్ల పంటను రైతులు హా ర్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు.. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు 25000 కౌలు చెల్లించడంతోపాటు 40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి కొత్తపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు చిట్కూరి బీరయ్య బేతిసుధాకర్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి సంధి తిరుపతిరెడ్డి కాశెట్టి శ్రీనివాస్,జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి మాడుగుల మమత, శ్రీమతి రెడ్డి,చెప్యాలరాజిరెడ్డి, సిరి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# నేరం చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడేలా బాధ్యతగా వ్యవహరించండి

## -సమాజంలో న్యాయం, శాంతిని నెలకొల్పాలి -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**

నేరం చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడేలా చూడాల్సిన బాధ్యత పోలీసుల పైనే ఉంటుందనే వాస్తవ విషయాన్ని కోర్టు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తెలుసుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ మేరకు శనివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని చెప్పుకొచ్చారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో వ్యవహరించాలని, దోషులకు శిక్ష పడడంలో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత కీలకమని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే అందేలా చూడాలని అన్నారు. కోర్టు



ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్ల కు సంబంధించిన వివరాలు సీసీటీఎన్ఎస్ లో నమోదు చేయాలని చెప్పారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరుగుతుందని, అంతేకాకుండా సమాజంలో న్యాయం, శాంతిని నెలకొల్పిన వారమవుతామని చెప్పుకొచ్చారు. మేజిస్ట్రేట్, బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో కష్టపడ్డాడని మంచి పేరు తెచ్చుకోవాలని చెప్పారు. నేరం చేసిన వారికీ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా చూడాలని చెప్పారు. కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సీపీ ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇంకా ఈ సమీక్ష సమావేశంలో కమిషనరేట్ అదనపు డీసీపీ(అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పల్లవి పాఠశాలలో ఘనంగా క్రీడా విజయోత్సవం



**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలం లోని నిమ్మణపల్లి పల్లవి పాఠశాలలో శనివారం ఘనంగా క్రీడా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణ తో డీజే సౌండ్ లో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని సూచించారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, డాక్టర్ ప్రమోద్ కుమార్, బచ్పన్ పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, ప్రిన్సిపాల్ వాణి , టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామణి రవీందర్ లను శనివారం వివిధ సంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, టాప్రా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్, రావికంటి రామకృష్ణ, శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, గుడిపాటి జయపాల్ రెడ్డి, ఖాలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఆలేటి రవీందర్, సందేల వెంకన్న, తాటిపాముల కనకయ్య, రామ్ రాజేశ్వర్, గిరవేన శ్రీకాంత్, పోగు సమ్మయ్య, సబ్బని వెంకటస్వామి, పోతరాజు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళధార పాఠశాల వార్షికోత్సవం



**సూర్య - కథలాపూర్**

మండలంలోని జి బి ఆర్ కళధార పబ్లిక్ పాఠశాల మొదటి వార్షికోత్సవం ను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహశీల్దారు వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చైర్మన్ గడ్డం భూమ రెడ్డి మండల కేంద్రంలో కళాదార పబ్లిక్ పాఠశాలను అతి తక్కువ కాలంలోనే స్థాపించి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన తల్లిదండ్రులు గడ్డం లింగమ్మ – గంగారాం పేరు మీద ట్రస్ట్ ఎర్పాటు చేసి సమాజ సేవ కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని, ఇపుడు విద్య తో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు. పాఠశాల నిర్వాహకులు విద్యా ర్థులు ఇష్టపడి చదివేలా సులభమైన పద్ధతులలో విద్యను బోధించాలని, క్రీడల్లో కూడా రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డం దివాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కమలాకర్, కో రు ట్ల సిఐ సురేష్ బాబు,ఎస్సై నవీన్ కుమార్, ఎ వో యోగిత, వివిధ పార్టీల రాజకీయ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, కోడిపల్లి గోపాల్ రెడ్డి, మల్యాల మారుతి, క్యాత%శీ% దశరథ రెడ్డి, నాగం భూమయ్య, పులి హరి ప్రసాద్, దొప్పల జలంధర్, చీటి విద్యా సాగర్ రావు, వేముల గంగరాజం, మామిడి పెల్లి రవీందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రపంచ జల దినోత్సవం వేడుకలు

## -విద్యార్థులకు బహుమతులును అందజేసిన ప్రిన్సిపాల్ హార్జిత్ కౌర్

**సూర్య చిగురుమామిడి.**





చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్,ఆదర్శ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నీటి సంరక్షణ గురించి ఉపన్యాసాలు నాటికలు ప్రదర్శించారు.సైన్స్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ నీటి సంరక్షణ ఆవశ్యకత గురించి వివరించి ఈ సంత్సరం "గ్లేషియర్ ప్రిజర్వేషన్"సంత్సరంగా పాటిస్తారని వివరించారు.నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదని,అవసరానికి మించి వాడుతూ నీటిని వృథా చేస్తున్నామని,నీటిని వృథా చేయకూడదని విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థులు చేసిన వివిధ కృత్యలకు సంబంధించి ప్రిన్సిపాల్ హార్జిత్ కౌర్ విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేశారు.

# నిధులు విడుదల పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్:**



విదేశాల్లో చదువుకునే బ్రాహ్మణ విద్యార్థుల కోసం ప్రభుత్వం 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం పట్ల తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బిఓపి చైర్మన్ సుశీల్ కుమార్, డాక్టర్ వింజమూరి సుధాకర్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు, ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ కుమార్ శర్మ, గూడ జయరాం, దూప దీప నైవేద్య అధ్యక్షులు వాసుదేవ శర్మ, బ్రాహ్మణ సంఘ నాయకులు మొతుకూరి హరిహర రావు, వాసుదేవ శర్మ, లక్ష్మి నర్సింహా శర్మ, అమర్నాథ్ శర్మ, పి. లక్ష్మణ్ రావు, అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర కన్వీనర్ వల్లూరి పవన్ కుమార్, చిట్టంపల్లి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ కుమార్ ఇంకా తదితరులు పాల్గొని బ్లడ్ ఇవ్వడం జరిగింది.